# కాంగ్రెస్‌వి దొంగ హామీలు

## కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి



కోస్గి మున్సిపల్ పరిధిలో స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

కొడంగల్, అక్టోబర్ 17: కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న హామీలు దొంగ హామీలని కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం కోస్గి మున్సిపల్ పరిధిలోని మూడో వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ కాంగ్రెస్ నాయకులకు ప్రజా సంక్షేమంపై శ్రద్ధ లేదని, కేవలం అధికారం కోసం మాత్రమే కుమ్ములాడుకుంటున్నారన్నారు. అటువంటి నీతిమాలిన రాజకీయ పార్టీ గురించి ఆలో చించాల్సిన పనిలేదన్నారు. కాంగ్రెస్ పార్టీలో రేవంత్‌రెడ్డి ఓ చీడ పురుగులా తయారయ్యా డని గతంలో టీడీపీని భూ స్థాపితం చేసి ఇప్పుడు కాంగ్రెస్‌ను కనుమరుగు చేసే ప్రయ త్నంలో ఉన్నట్లు తెలిపారు. కాబట్టే కాంగ్రెస్‌లో టికెట్‌ల అమ్మకం బాగోతం రోజు రోజుకు ముదురుతుందని తెలిపారు. గతంలో ఓటు నోటు బాగోతం..ప్రస్తుతం సీటుకు నోటు బాగోతం నడుస్తుందని ఎద్దేవా చేశారు. గతంలో ఏదో బాగు చేస్తాడని రెండు సార్లు ఎమ్మె ల్యేగా ప్రజలు గెలిపించుకుంటే కొడంగల్‌ను భ్రష్టు పట్టించాడని, ఏనాడు కొడంగల్ అభి వృద్ధికి పాటుపడలేదన్నారు. కనీసం మంత్రులను కలసి కొడంగల్ అభివృద్ధికి సహకరిం చాలని ఏ నాడు ఒక్క నివేదికను అందించిన పాపాన పోలేదన్నారు. అటువంటి నాయ కుడు కాబట్టే గత ఎన్నికల్లో కొడంగల్ ప్రజలు ఘోర పరాజయాన్ని అంటగట్టి ఇంటికి పంపించినట్లు తెలిపారు. ఇక్కడ తరిమి కొడితే హైదరాబాద్‌లోని మల్కాజిగిరిలో మళ్లీ రాజకీయ దుకాణం పెట్టి ఎంపీగా గెలవడం జరిగిందన్నారు. ఎంపీగా మల్కాజిగిరి ప్రజలు ఆయన చేసిన మేలేమీ లేదన్నారు. ప్రజలు నమ్మకంతో ఎన్నుకొన్న నాయకుడు ప్రజల్లో ఉండి ప్రజా సంక్షేమానికి పాటుపడేలా ఉండాలని, చుట్టం చూపుగా వచ్చే నాయకుడిని ప్రజలు అదే తరహాలో బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ పేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ శ్యాసంరామకృష్ణ, మున్సిపల్ చైర్‌పర్సన్ శిరీషారాజేష్, తెలంగాణ స్టేట్ ఈజీఎస్ సభ్యుడు రావులపల్లి ప్రతాప్‌రెడ్డి, జెడ్పీటీసీ ప్రకాష్‌రెడ్డి, కౌన్సి లర్‌లు బందెప్ప, బాలేష్, మాస్టర్ శ్రీను, వైస్ ఎంపీపీ సాయిలు బీఆర్‌ఎస్ నాయకులకు వెంకట్‌నర్సిములు, రాజశేఖర్, అనంతయ్య, హన్మంతు, గంగిరెడ్డి పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే తనయుడి ప్రచారం

కొడంగల్, అక్టోబరు 17: ప్రజలకు పట్టం గట్టే పార్టీని గెలిపించుకున్నప్పుడే అభివృద్ధి సాధ్యపడుతుందని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి కుమారుడు హితీష్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని టేకల్‌కోడ్, హస్నాబాద్, పెద్దనందిగామ గ్రామాల్లో బీఆర్‌ఎస్ యువతతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాభ్యుదయానికి బీఆర్‌ఎస్ పార్టీ మాత్రమే అండగా నిలుస్తుందని, గడిచిన 9 సంవత్సరాల్లోని కేసీఆర్ పాలనే సాక్ష్యంగా పేర్కొన్నారు.

### ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే

బొంరాస్‌పేట, అక్టోబర్ 17 : దుద్యాల మండలంలోని పోలేపల్లి ఎల్లమ్మ తల్లిని ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి మంగళవారం దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే కోస్గి పట్టణంలో ఎన్నికల ప్రచారానికి వెళ్లారు. కార్యక్రమంలో పోలేపల్లి సర్పంచ్ రామకృష్ణారెడ్డి, దేవాలయం చైర్మన్ వెంకటేశ్, పీఏసీఎస్ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



కొడంగల్: టేకల్‌కోడ్‌లో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కుమారుడు హితీస్‌రెడ్డి

# మోసకారులకు బుద్ధి చెప్పండి

## ఎమ్మెల్యే మెతుకు ఆనంద్



ధారూరు: రుద్రారం గ్రామంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

ధారూరు, అక్టోబర్ 17: సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు, కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెడుతున్నదని, మరోసారి మోసం చేసేందుకు సిద్ధం అవుతున్న వారికి ఓటుతో బుద్ధి చెప్పాలని బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనం ద్ అన్నారు. మంగళవారం ధారూరు మండల పరిధిలోని కేరెళ్లి, ఎబ్బనూరు, అల్లీపూర్, హరిదాస్‌పల్లి, చింతకుంట, ధారూరుస్టేషన్, ధారూరు, గట్టేపల్లి, రుద్రారం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ముందుగా స్వగ్రామం కేరెళ్లి లో తన తల్లి సాయమ్మ ఆశీర్వాదం తీసుకున్నారు. గ్రామస్తులు డప్పులతో, బోనాలతో ఎమ్మెల్యే ఆనంద్‌కు బ్రహ్మ రథం పట్టారు. ధారూరుస్టేషన్ గ్రామంలో ఎడ్ల బండితో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ప్రాంతాన్ని ముంచిన మాజీ మంత్రి మళ్లొస్తుండు ఎవ్వరు నమ్మొద్దు.. ముచ్చటగా మూడోసారి మళ్లీ సాగనంపాలే.. రాజకీయ టూరిస్టులను శాశ్వతంగా మన వికారాబాద్ నుంచి సాగనంపు దామన్నారు.. కర్ణాటక రాష్ట్రం వారు వచ్చి ఇక్కడ అభివృద్ధి చేస్తామంటే ప్రజలు నమ్మేం దుకు సిద్ధంగా లేరన్నారు. స్థానికుడైన నన్ను గుర్తించి మరోసారి భారీ మెజార్టీతో గెలిపిం చుకుంటే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తా మని తెలిపారు. డిగ్రీ కళాశాల, మెడికల్ కళాశాల, బ్రిడ్జి నిర్మాణానికి ప్రత్యేక నిధులు తీసుకొచ్చినట్లు గుర్తు చేశారు. వచ్చే నెల 30 తేదీన జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్య క్రమంలో ధారూరు జడ్పీటీసీ సుజాతా వేణుగోపాల్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు రాజూ నాయక్, ప్రధాన కార్యద ర్శులు కావలి అంజయ్యా, రాజుగుప్తా, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సంతోశ్ కుమార్, రైతు బంధు సమితి అధ్యక్షుడు వెంకటయ్య, నాయకులు వేణుగోపాల్ రెడ్డి, రాములు, రాజేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, బాలునాయక్,వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, డైరెక్టర్లు, రైతు బంధు సమి తి అధ్యక్షులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.



తల్లి ఆశీర్వాదం తీసుకుంటున్న ఎమ్మెల్యే ఆనంద్

**వికారాబాద్:** గత తొమ్మిదిన్నర ఏళ్లలో వికారాబాద్‌లో జరిగిన అభివృద్ధిని చూసి బీఆర్‌ఎస్ పార్టీకి ఓటు వేయా లని మెతుకు ఆనంద్ సతీమణి డాక్టర్ సబితా అన్నారు. మంగళవారం వికారాబాద్ పట్టణంలో 6వ వార్డు వెంకటాపూర్‌తండాలో, 21వ వార్డు రామయ్యగూడ ఎంఐజీలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకు లతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. ఇందులో భాగంగా గడప గడపకు వెళ్లి మహిళ లకు బొట్టు పెట్టి ఆప్యాయంగా పలుకరించారు. మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ముత్యంరెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు ప్రభాకర్‌రెడ్డి, అనంత్‌రెడ్డి, సురేష్, కృష్ణారెడ్డి,కృష్ణ, రామస్వామి, ప్రవళి, పావని, అనీత, విజయ్‌కుమార్, శ్రీనివాస్‌గౌడ్, చంద్రశేఖర్‌రెడ్డి, బాబు, వేణుగోపాల్, దత్తు తదితరులు పాల్గొన్నారు. వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని ధన్నారంకు చెందని ఇతర పార్టీల నాయకులు సబిత ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ లో చేరారు. వికారాబాద్ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానించారు.



సబితాఆనంద్ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరిన ధన్నారం వాసులు

## ఘనంగా అనంతపద్మనాభస్వామి పల్లకీ సేవ



వికారాబాద్, అక్టోబర్ 17 : దసరా ఉత్సవాల్లో భాగంగా వికారాబాద్ పట్టణంలోని ఆలంపల్లి అనంతపద్మనాభస్వామి దేవాలయంలో మంగళ వారం స్వామివారిని ముత్యాల పందిరిపై ఊరేగించారు. ఆలయ అధికా రులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.


## వైభవంగా వేంకటేశ్వర స్వామి కల్యాణం



వికారాబాద్, అక్టోబర్ 17: వికారాబాద్ పట్టణంలోని వేంకటేశ్వర కాలనీ లో ఉన్న వేంకటేశ్వరాలయంలో స్వామివారి బ్రహ్మోత్సవాలు ఈ నెల 15 నుంచి ప్రారంభం అయ్యాయి. ఇందులో భాగంగా రెండోవ రోజు మంగళ వారం వేంకటేశ్వర స్వామివారి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు.

## వైభవంగా బతుకమ్మ, నవరాత్రి ఉత్సవాలు

తాండూరు, అక్టోబర్ 17: జిల్లా వ్యాప్తంగా బతుకమ్మ సంబురాలు మంగళ వారం రాత్రి ఘనంగా జరిగాయి. తీరొక్కపూలతో అందంగా పేర్చిన బతుక మ్మలను ఒక్కచోట చేర్చి మహిళలు ఆడిపాడారు. మరో వైపు దేవీ శరన్నవరాత్రి వేడుకలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ప్రజా ప్రతి నిధులు, నేతలు, భక్తులు అమ్మవారిని దర్శించి మొక్కులు చెల్లించు కున్నారు. ఆర్య వైశ్యసంఘం, వాసవి మహిళ సంఘం ప్రత్యేక సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. తాండూరులో ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి అమ్మ వారి మండ పాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. 11వ వార్డులో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో కౌన్సిలర్ నీరజాబాల్‌రెడ్డి పాల్గొని మా ట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి ప్రతీకైన బతుకమ్మ ఉత్సవాలను ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించడం సంతోషకర మన్నారు.



బొంరాస్‌పేట: తుంకిమెట్లలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



వికారాబాద్: విశ్వ భారతీ డిగ్రీ కళాశాలలో...



తాండూరు: ఆదర్శతులసీనగర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు